ఎంజిబి మాల్‌లో క్యాన్సర్‌పై అవగాహన- మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ప్రపంచంలోని అతి పెద్ద సవాళ్లలో క్యాన్సర్ వ్యాధి ఒకటిగా నిలుస్తుందని, దాని నివారణకు మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అంకితభావంతో కృషి చేస్తుందని నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం నెల్లూరు ఎంజిబి మాల్ లో వినూత్న పద్దతిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాల్ కు వచ్చిన ప్రజలకు అర్థమయ్యే విధంగా క్యాన్సర్ నివారణ పద్దతులు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ నుండి ఎలా బయటపడాలనే విషయాలను ప్రజలకు వివరించారు. ముందుగా మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి, మెడికవర్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ఆరంభించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ ఫ్రీ స్క్రీనింగ్ పోస్టర్ ను క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు

2

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 05. ఫిబ్రవరి 2024 4 పేజీలు

భూకబ్జాను నిరూపిస్తే నేను రాజకీయ నుంచి నిష్క్రమిస్తా

కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయం లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసిపికి చెడ్డ పేరుతెచ్చేందుకు తనను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా నాతో పాటూ నా కుటుంబసభ్యులపైబురదచల్లుతున్నారని బోగోలు మండలంలో భూములు అక్రమించానని ఆరోపిస్తున్నారని, ఒక బహుళ జాతి కంపెనీ నుంచి ఆ భూములు కొనుగోలు చేశామని ఈ భూమికి సంబందించిన అన్ని పత్రాలు తమవద్ద ఉన్నాయన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా పచ్చ మీడియా కొందరు రాజకీయ నాయకుల అండతోనాపై ఆరోపణలు చేయడం సరికాదు అని మా భూముల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయి అని నిరూపిస్తే ఆ భూమిని మొత్తం అనాథ ఆశ్రమానికి రాసిచ్చి తాను రాజకీయాల నుండి తప్పకుంటా అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాలు విసిరారు. అదేవిధంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ తాను కావలి ఎమ్మెల్యేగా 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీలోకూర్చుని అధ్యక్ష అని మాట్లాడుతానని అందులో ఎటువంటి జోకా లేదు ఎవరు ఎన్ని ప్రలోభాలు ఎంతమంది డబ్బులు సంచులతో దిగిన కావలిలో వైసిపి ప్రభంజనాన్ని అడ్డుకునే వారు లేరని ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి వైపే ఉన్నారని అందులో ఎటువంటి సందేహం లేదని తన గెలుపుతో పాటు రాష్ట్రంలో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు.

చంద్రబాబు అవినీతి పరుదు కాకుంటే..

నా ఛాలెంజ్ ను స్వీకరించి సిబిఐ విచారణ సిద్ధమేనా.. మంత్రి కాకాణి సవాల్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: చంద్రబాబు అవినీతి పరుదు కాకుంటే నా ఛాలెంజ్ ను స్వీకరించి సీబీఐ విచారణకు ముందుకు రావాలనిరాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి సవాల్ విసిరారు నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్బంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి పరుదు కాకుంటే నా ఛాలెంజ్ ను స్వీకరించి సీబీఐ విచారణకు ముందుకు రావాలి .2022 ఏప్రిల్ 9 వతేది ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజులకు నెల్లూరు కోర్టులో దొంగ తనం జరిగిందిఈ కేసులో విచారణజరిపిఆనాటి ఎస్పీ విజయరావు పూర్తి వివరాలు వెల్లడించారు.కోర్టు దొంగ తనం కేసు నేనే చేశా అని సోమిరెడ్డి నాపై ఆరోపణలు చేశారు.హైకోర్టు సుమోటో గా కేసు స్వీకరించి అందరితో పాటు నాకునోటీసులుపంపిందికోర్టు సిబిఐ ఎంక్వైరీ కి కేసు ఇస్తా అంటే మేము అభ్యంతరం చెప్పలేదు నా తరపు న్యాయవాది కూడా విచారణ కు సహకరించారుకోర్టులో ఫైళ్లు మాయం అవ్వడంపైసిబిఐఎంక్వైరీ చేసింది, సీబీఐ ఒక్కసారి నా స్టేట్ మెంట్ రికార్డ్ చేశారు,కానీ సోమిరెడ్డి మాత్రం దోషిలాగాఎన్నో సార్లుసీబీఐచుట్టూ తిరిగాడు,సీబీఐ ఒక సంవత్సరం రోజులు చాలా లోతుగా విచారణ జరిపించింది,నా పిఏ ల తో పాటు 83 మంది ని విచారణ చేసి స్టేట్ మెంట్ రికార్డు చేశారు,సిబిఐ ఎంక్వైరీ చేసి ఛార్జ్ షీట్ లో నాపేరు లేదు అని చెప్పారు,కేవలం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాపై చేసిన ఆరోపణల వలనే సిబిఐనన్ను విచారణ చేసింది14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వున్న చంద్రబాబు నాయుడు ఎన్నో సబల్లో కోర్టు కేసు గురించి ఆరోపణలు చేశాడు,చంద్ర బాబు నాయుడు మాటలకు విశ్వసనీయత లేదని ఈ రోజు తో మరోసారి రుజువు అయింది.నాపై విచారణ కు సిబిఐ విచారణ నునేను స్వాగతించా,చంద్ర బాబు సిబిఐ విచారణ కు సిద్దమా లోకేష్ ఎన్నో సార్లు న్నను కోర్టు దొంగ అన్నాడు సిబిఐ ఇచ్చిన తీర్పుతో ఈ రోజులోకేష్ ఏమంటాడు, నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో తిరుగుతున్నారు నిజం గెలవాలి అంటే చంద్రబాబుపైసిబిఐ విచారణకు ఒప్పుకోవాలివయసు అనుభవం వుంది అని చెప్పుకునే చంద్రబాబు యువకుడు అయిన మా నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో పోటీ పడలేక అందరినీ కలుపుకుని అబద్ధాలు చెప్తూ వున్నాడుఅనిమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు .

మలబార్‌లో గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రారంభం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, నెల్లూరు షోరూంలో ప్రవేశపెడుతుంది "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన". ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో, అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది.ఈ ప్రదర్శనకి ముఖ్య అతిధులుగా ఫ్యామిలీ ఫిజిషియన్ అపోలో హాస్పిటల్ డాక్టర్ అనిత విచ్చేసి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నవం బర్నేజ్మెంట్ టీం మెంబెర్స్, ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 12 ఫిబ్రవరి వరకు నిర్వహించబడుతుందని అని స్టోర్ హెడ్ షాహిల్ ఆదివారం తెలిపారు. అంతే కాకుండా ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు, వివాహ, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచుకుంటూ ఇండియా, ఆస్ట్రేలియా కెనడా యూకె సింగపూర్, జీసీసీ, యూఎస్ ఎ దేశాలలో 335 కి పైగా షోరూములతో విస్తరించుకొని ముందుకు సాగుతుందన్నారు.

యువ ఉద్యోగులకు కళాధర్ మార్గదర్శి

విశాలాంధ్ర - కావలి : పంచాయతీ రాజ్ విభాగం లోని నేటి యువ ఉద్యోగులకు రేవూరి కళాధర్ రావు మార్గదర్శిగా మిగులుతారని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి రమేష్ పేర్కొన్నారు. పలు మండలాలలో ఎండిఓగా పనిచేసి, విస్తరణ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన రేవూరి కళాధరరావుకు ఆదివారం కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఉద్యోగ విరమణ సత్కారం నిర్వహించారు. గుడ్లూరు ఎంపీడిఒ అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో బాపట్ల డిపిఓ రమేష్ మాట్లాడుతూ 32 సంవత్సరాలు కావలి, ఉదయగిరి ప్రాంతంలో పంచాయతీ విభాగంలో విశేష సేవలు అందించిన కళాధర్, ఎలాంటి విమర్శలు లేకుండా విజయవంతంగా విధులు నిర్వహించారన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం చూపిన కళాధర్ నేటి యువ ఉద్యోగులకు మార్గదర్శకంగా మిగిలిపోతారని ప్రశంసించారు. మంచి వ్యక్తిత్వం కలిగిన అధికారిగా కళాధర్ మండల పరిషత్ వ్యవస్థకు వన్నె తెచ్చారని కావలి ఎంపీడివో కృష్ణమోహన్ కొనియాడారు.కావలి మండల పరిషత్ ఏ.ఒ. శ్రీధర్ బాబు, అల్లూరు మండల పరిషత్ ఏవో గోవిందరాజు, మండల పరిషత్ సిబ్బంది దీక్షితులు, రాజు, ఏపిఎం కాంతారావు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి బదరి, తదితరులు కళాధర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు సహచర సిబ్బంది, ఉన్నతాధికారుల సహకారంతో సేవలందించానే తప్ప, తన ప్రతిభ అంటూ ఏమీలేదన్నారు. తనకు ఉద్యోగం పొందడంలో సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు, పలువురు పెద్దల ఆశీస్సులతో విజయవంతంగా ఉద్యోగ యాత్ర ముగించానని తెలిపారు.

టిడిపి - జనసేన కూటమిదే అంతిమ విజయం..ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతమంది ఎమ్మెల్యేలను, ఎన్ని చోట్లకి మార్చి పంపినా ఉపయోగం లేదని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధించటం ఖాయమని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. కందుకూరు పట్టణంలోని 21వ వార్డు కాళిదాసు వారి వీధి ప్రాంతంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. నాగేశ్వరరావుతో పాటు పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ మినీ మేనిఫెస్టో లో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల నుంచి స్థానిక ఎమ్మెల్యే మీకు ఎప్పుడైనా కనిపించారా, మీ ప్రాంతాలకు వచ్చారా అని స్థానికులను అడిగారు. ఎన్నికలకు ముందు ఆయన ఇంటింటికి ఓట్ల కోసం తిరిగారని, తర్వాత ఎప్పుడూ కనిపించలేదని స్థానికులు సమాధానం ఇచ్చారు. ఏదైనా సమస్యల గురించి స్థానిక నేతలను కలిసినా సరిగా సమాధానం చెప్పడం లేదని, పైగా ఇష్టం వచ్చినట్లు పింఛన్లు తీసేస్తున్నారని అనేకమంది మహిళలు వాపోయారు. చిన్న ఇల్లు కట్టుకోవాలన్నా ఇసుక కోసం వేల రూపాయలు పెట్టాల్సి వస్తుందని, వైసిపి నాయకులు మాత్రం ప్రతిరోజు ట్రాక్టర్లలో తరలిస్తూ అమ్ముకుంటున్నారన్నారు. కరెంటు చార్జీలు విపరీతంగా పెంచేసి, అధికంగా వచ్చిన బిల్లులు సాకుగా చూపి ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తున్నారని పలువురు

2

టిడిపి - జనసేన కూటమిదే అంతిమ విజయం..ఇంటూరి

(మొదటి పేజీ తరువాయి)
మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సైడ్ కాలవలలో పూడిక కూడా తీయకపోతుండడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి ఓట్ల కోసం అధికార పార్టీ నాయకులు ఎవరైనా ఇళ్ల ముంగిటకు వస్తే నిలదీస్తామని కరాఖండిగా చెప్పారు. ఈ మాయదారి ప్రభుత్వంలో తమకు జరిగిన మేలు ఏమీ లేదని, దీనికంటే తెలుగుదేశం పాలనే బెటర్ గా ఉందని యువకులు అభిప్రాయ పడ్డారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్న అక్రమాలు కొన్ని మాత్రమే పైకి కనిపిస్తున్నాయని, ప్రజలకు తెలియకుండా అనేక దారుణాలు జరుగుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో భారీ తేడాతో వైసీపీని ఓడించి తీరుతామని, ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని నాగేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు పాకాల మల్లికార్జున, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, వార్డు నాయకులు దాసరి సుబ్బరాయుడు, చల్లా మురళీకృష్ణ, నాదెళ్ల మధుబాబు, గుమ్మ శివ, సంగ వంశీ, శ్రీకాంత్, నటరాజ్, జయరాం, మణికంఠ, నీలిశెట్టి సురేష్, పతకమురి వరప్రసాద్, చిలకపాటి తుఫాన్ బాబు, వంశీ, పసుపులేటి మహేష్, పాలెపు వెంకటేశ్వర్లు, మనోజ్ కుమార్, సుధీర్, సాయికిరణ్, సాకేత్, సాయి ప్రసాద్, రణధీర్, నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, రాయపాటి శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, కల్లూరి వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, ముచ్చు వేణు, షేక్ రూబీ, సయ్యద్ గౌస్ బాషా, షేక్ ఫిరోజ్, సవిడిబోయిన వెంకటకృష్ణ, అత్తంటి శివకృష్ణ, కాకుమాని మాల్యాద్రి, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, మచ్చ మనోహర్ , పిరతల బాలాజీ మరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

రక్త దానం యువత సామాజిక బాధ్యత

లాపరోస్కోపిక్ సర్జన్ డా. నేరెళ్ళ దర్మతేజ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : 18సంవత్సరాలు దాటిన యువకులంతా మూడు నెలలకొకసారి రక్త దానం చేయాలని డా. ధర్మతేజ పిలుపునిచ్చారు. " భారత దేశ యువ సేవా సమితి" ఆద్వర్యంలో యీ రోజు కందుకూరు బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన రక్త దాన శిబిరాన్ని డా. ధర్మ తేజ ప్రారంభించారు. చక్రి పొడపాటి తన సహచర సాఫ్టువేర్ ఉద్యోగులతో ప్రారంభించిన యీ సంస్థ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా యీ రోజు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో పలువురు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే కాక పట్టణం లోని యువకులు కూడా రక్త దానం చేశారు. సక్షమ్, రెడ్ క్రాస్ కందుకూరు నిర్వహించిన యీ రక్త దాన శిబిరంలో ఒంగోలు రెడ్ క్రాస్ రక్త నిధి వారు రక్త సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో తండ్రి కొడుకులు ఒకేసారి రక్తదానం చేయటం విశేషంగా ఆకట్టుకుంది

అద్వానికి భారతరత్నపై హర్షం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :భారతదేశ మాజీ ఉప ప్రధాని ఎల్ కె అద్వానీకి భారతరత్న ఇవ్వడంపై విశ్వకర్మ కౌసల్య యోజన జిల్లా కన్వీనర్ ఆర్కాట్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అద్వానీ పోరాటయోధుడని కొనియాడారు. ఆయనకు ఇప్పటికైనా భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి గుర్తించారని, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

కనివిని ఎరుగని రీతిలో కొండికందుకూరు పంచాయతీ అభివృద్ధి

పల్లె పాలనకు నిదర్శనంగా 10 కోట్లతో సంక్షేమ ఫలాలు
రూ.25 కోట్లతో అభివృద్ధి పనులు ..
సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య సేవలు ప్రశంసనీయం



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మన దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు. దేశ అభివృద్ధి గ్రామీణాభివృద్ధిపై ఆధారపడి ఉన్నది. గ్రామస్వరాజ్యం ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్న మహాత్మాగాంధీ వ్యాఖ్యలు అక్షర సత్యాలు. భారతదేశం తన స్వతంత్ర పాలనలో గ్రామీణాభివృద్ధి, గ్రామ స్వరాజ్యం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేసింది. 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలను రాజ్యాంగబద్ధ సంస్థలుగా తీర్చిదిద్ది గ్రామస్థాయి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పరిపాలనకు నాంది పలికింది. అదే కోవలో మాటలకే పరిమితం కాకుండా కేవలం గ్రామాల అభివృద్ధి అంటే ఇలా ఉండాలని కందుకూరు మండలం కొండికందుకూరు గ్రామ అభివృద్ధి నిదర్శనమని సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య తెలిపారు. నాలాంటి యువకులను రాజకీయంగా ప్రేరేపించి ప్రోత్సహించి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకునే అదృష్టాన్ని కలిగించి, నన్ను గెలిపించిన గ్రామానికి అభివృద్ధి చేసుకొనే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డికి సర్పంచ్ బ్రహ్మయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కొండికందుకూరు చిన్న గ్రామపంచాయతీ. చిన్న గ్రామ పంచాయతీకి కోట్లలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారంటే పెద్ద గ్రామ పంచాయతీల పరిస్థితి చెప్పక్కర్లేదు. పనులు ఎక్కువ ప్రచారం తక్కువ అనే పద్ధతిలో ప్రభుత్వ పరిపాలన సాగిందన్నారు. గ్రామ పుట్టుక నుంచి ఎంత అభివృద్ధి చెందిందో కేవలం ఈ ఐదేళ్ల పాలనలో అంత అభివృద్ధి చెందిందన్నారు. గ్రామంలోకి అడుగుపెట్టగానే చక్కటి రోడ్లు మౌలిక సదుపాయాలతో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కళ్ళకు కనపడుతుంది అని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ప్రభుత్వ పథకానికి లబ్ధిదారులను వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా ఎంపిక చేసి వారికి కావలసిన అన్ని పనులను ప్రజల వద్దకే వచ్చి చేయడం నిజమైన ప్రజా పరిపాలనకు ప్రజల వద్ద పాలనకు నిదర్శనం అయిందన్నారు. గ్రామంలో లింకు రోడ్లు, సిసి రోడ్లు, బిటి రోడ్లు, విద్యుత్ లైట్లు, తాగునీరు, మురుగు కాలువల నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులను మంజూరు చేసింది. గ్రామంలో సచివాలయం ముందు ఉన్న కోనేరు, చెరువు, కుంటలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సహకారంతో త్వరలో చేస్తామని సర్పంచ్ బ్రహ్మయ్య అన్నారు. గ్రామంలో సుమారు 10 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు ప్రజలు లబ్ధి పొందారు అని అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ఎటువంటి సిఫార్సు లేకుండా వారి ఖాతాలో నగదు జమ చేసినట్లు తెలిపారు. గ్రామములో ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, పాలకేంద్రం, బస్ షెల్టర్ తదితర భవనాలు నిర్మించినట్లు తెలిపారు. గ్రామాలలో ఈ భవనాల నిర్మాణాలు అభివృద్ధి కాదా అని సర్పంచ్ ప్రశ్నించారు. కందుకూరు నుండి విక్కిరాలపేట రోడ్డు సుమారు 20 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే మెయిన్ రోడ్ నుండి కోవూరు రోడ్డుకు లింకు రోడ్డు సుమారు 2 కోట్ల రూపాయలతో పనులు జరిగినట్లు తెలిపారు. 45 లక్షల రూపాయలతో సచివాలయ భవన నిర్మాణం, 21 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్ర భవనం, 22 లక్షల రూపాయలతో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, 17 లక్షల రూపాయలతో పాలకేంద్ర భవనం, 5 లక్షల రూపాయలతో బస్సు షెల్టర్ నిర్మించినట్లు తెలిపారు. మెయిన్ రోడ్డు గుడి దగ్గర నుండి 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు, రెండు ఎస్సీ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కింద 20 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ కాలువల నిర్మాణం నిర్మించినట్లు తెలిపారు. ఆది ఆంధ్ర కాలనీలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 30 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ కింద రెండు ఎస్సీ కాలనీలో ఓహెచ్ఆర్ ట్యాంకుల నిర్మాణం, బీసీ కాలనీలో 23 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ కింద త్రాగునీరు, మండల గ్రాంట్ ఐదు లక్షల రూపాయలతో నీటి వసతి కోసం కొత్త బోర్లు, మండల గ్రాంట్ ఆరు లక్షల రూపాయలతో జీఎస్బీ, డస్ట్ తో ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్ల నిర్మాణం, 50 లక్షల రూపాయలతో సుమారు 60 మందికి రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి చదును చేసి ప్లాట్లు కేటాయించి గృహ నిర్మాణం తో జగనన్న లేఅవుట్ రూపొందించినట్లు తెలిపారు. సచివాలయం ముందు ఉపాధి హామీ పథకం, 15వ ఆర్థిక సంఘం సంయుక్త నిధులతో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, గ్రామ పుట్టుక నుండి అలాగే ఉన్న శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు మొత్తం తొలగించి నూతన స్తంభాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే వాటర్ ప్లాంట్ షెడ్డు 7 లక్షల రూపాయలు, గౌతమ్ నగర్ లోని సుమారు 10 లక్షల రూపాయలతో నాడు నేడు కింద పాఠశాల అభివృద్ధి ఇలా అనేక కార్యక్రమాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి కే దక్కిందన్నారు. గ్రామాలలో అభివృద్ధి చూడలేక ప్రతిపక్షాలు గ్రామాభివృద్ధి కుంటుపడిందని కళ్ళు లేని కబోదుల్లాగా విమర్శిస్తున్నారని అన్నారు. మండల గ్రాంట్ అడిగిన వెంటనే మాకు కేటాయించిన ఎంపీపీ ఇంటూరి సుశీలకు ధన్యవాదాలు తెలిపారు. మా గ్రామ అభివృద్ధికి కారకులైన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి మా గ్రామం ఎప్పటికీ రుణపడి ఉంటుందని సర్పంచ్ బ్రహ్మయ్య అన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్ పదవి చివరి రోజు వరకు శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని ప్రతి పనిలో తనకు నైతిక మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య ధన్యవాదాలు తెలిపారు.

ఎంజిబి మాల్‌లో క్యాన్సర్‌పై అవగాహన- మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్

(మొదటి పేజీ తరువాయి)
ఆవిష్కరించారు. అనంతరం ప్రజలతో వైద్యులు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా క్యాన్సర్ మరియు నివారణ పద్ధతులపై ప్రజలు అడిగిన పలు సందేహాలను వైద్యులు నివృత్తి చేశారు. అలాగే క్యాన్సర్ థీమ్ తో హాస్పిటల్ నర్సింగ్ విభాగం మహిళా సిబ్బంది ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ ఫ్యాషన్ షో ద్వారా వివిధ రకాల క్యాన్సర్ రోగాలను ప్రజలకు వివరించారు. మరో వైపు విజయ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శలు ఇస్తూ క్యాన్సర్ నివారణ పద్ధతులను తెలియజేశారు. చివరగా మెడికవర్ అన్నీ విభాగాల అధిపతులు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఫ్లాష్ మాబ్ నిర్వహించి ప్రజలను ఉత్తేజ పరిచారు. ఆద్యంతం ఆకట్టుకున్న ఈ కార్యక్రమాలు మొత్తం క్యాన్సర్ పై అవగాహన, క్యాన్సర్ నివారణ పద్ధతులు, మెడికవర్ లో క్యాన్సర్ కు అందుబాటులో ఉన్న వైద్య సేవలను తెలియజేసే విధంగా సాగాయి. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఎంజిబి మాల్ యాజమాన్యానికి, రాజు ప్రొవిజన్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ యజమాని నాగరాజుకు, సోషల్ మీడియా ప్రమోటింగ్ సంస్థ నెల్లూరీయన్స్ వారికి మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసి, జ్ఞాపికలను అందజేశారు.అనంతరం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు భార్గవ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో తాము నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. ప్రపంచంలోని అతి పెద్ద సవాళ్లలో క్యాన్సర్ కూడా ఒకటని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, దాన్ని నివారించేందుకు మెడికవర్ సంస్థ కృతనిశ్చయంతో ముందుకెళుతుందని పేర్కొన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ద్వారా క్యాన్సర్ రోగులకు బాసటగా నిలుస్తూ అతి తక్కువ ఫీజులతోనే ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తూ వారికి పునర్ జీవితాన్ని అందిస్తున్నామని బింధు భార్గవ రెడ్డి తెలియజేశారు. అలాగే మెడికవర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలపై కూడా ప్రజలకు ఎక్కువగా అవగాహన కూడా కల్పిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ నివారణలో భాగంగా తన సొంత జిల్లా అయిన నెల్లూరులో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించి, క్యాన్సర్ పై పోరులో తమను బాగస్వామ్యులను చేసి ప్రోత్సహిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కృష్ణారెడ్డికి, హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డెండ్యూలర్, రీజనల్ డైరెక్టర్ పద్మజ, వైస్ - ప్రెసిడెంట్ మహేష్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ జి. రంగరామన్, డాక్టర్ ఎస్. అవినాష్, డాక్టర్ ఎన్. శ్రీవిద్య, డాక్టర్ కె. శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ఆర్. ప్రియ, డాక్టర్ జి. నవీన్ రెడ్డి, డాక్టర్ నవనీత్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టియు యూనియన్ వ్యవస్థాపకులు మగ్ధూం మొహియిద్దిన్117 జయంతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఎస్టియు వ్యవస్థాపకులు మగ్ధూం మొహియిద్దిన్ జయంతి కార్యక్రమం కందుకూర్ ఎస్టియు జోన్ అధ్యక్షులు గద్దగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కందుకూర్ జోన్ కార్యాలయం కందుకూరు నందు జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో వచ్చిన ప్రగతిశీల రచయితల ఉద్యమాలకు జీవం పోసి, నాలుగు దశాబ్దాలకు పైగా కమ్యూనిస్టు ఉద్యమాలకు, కులమతాలకు అతీతంగా , పేదల పక్షాన నిలబడిన మహోన్నత వ్యక్తి మొహిద్దిన్ గారు. అలాంటి వ్యక్తిని స్మరించుకోవలసినటువంటి అవసరం మనందరి మీద ఉన్నది అని మాట్లాడం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ పి కృష్ణయ్య మాట్లాడుతూ కామ్రేడ్ మగ్ధూం మొహియిద్దిన్ శాసనసభ్యులుగా ,శాసనమండలి సభ్యునిగా పేదల పక్షాన ,ఉద్యోగుల పక్షాన అసెంబ్లీ లోను మరియు బయట సమాజంలో తన గొంతును వినిపించినటువంటి ఉద్యమ నాయకుడు మగ్ధూం మొహియిద్దిన్ అని మాట్లాడటం జరిగింది.ప్రకాశం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ దేశ ,విదేశాలలో కమ్యూనిస్టు బావ జలాన్ని తెలుసుకొని మరణించేంతవరకు పోరాడినటువంటి గొప్ప ఉద్యమ నాయకులు మరియు ఏఐటీయూసీ జాతీయ జాయింట్ సెక్రటరీగా పనిచేసినటువంటి గొప్ప నాయకులు అని కొనియాడారు. సీనియర్ నాయకులు మూల్లూరు మల్లి కార్జున మాట్లాడుతూ ఇలాంటి నాయకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఈనాడు ఉన్న ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తామని , అప్రెంటిస్ విధానం ప్రవేశపెడతామని తెలియజేయడం జరిగినది. ఉపాధ్యాయుల పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని , అప్రెంటీస్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తే లేదని ఎస్టియు సంఘం గా డిమాండ్ చేస్తుంది.ఈకార్యక్రమంలో కందుకూరు నాయకులు గల్లా వెంకట్రావు,ఎస్.కె అభిబుల్లా, యస్ కె ఆరిఫ్,కె. వెంకటేశ్వర్లు, కె రాంబాబు,కె. మాల్యాద్రి , వలేటివారిపాలెం మండల నాయకులు యం గోపాల్ రెడ్డి, సిహెచ్ వేణు, పి శంకరయ్య పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సేవలు అమోఘం

విశాలాంధ్ర -కావలి : గత 62 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు రాత్రనక, పగలనక పిఎంపి, ఆర్ ఎంపి లు అందిస్తున్న ప్రాథమిక వైద్య సేవలు అమోఘం అని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. "గ్రామీణ వైద్యుల సమైక్యతా శంఖారావం", "వరల్డ్ క్యాన్సర్ డే" సందర్భంగా అవగాహన ర్యాలీ, మహా సభ విజయవాడ లో ఆదివారం జరుగుతున్న సందర్భంగా వారు కావ్య క్రిష్ణారెడ్డి ని కలవడం జరిగింది. కావలి డివిజన్ పిఎంపి అధ్యక్షులు పివి రమణయ్య ఆధ్వర్యంలో తమ హక్కుల సాధన కై వెళ్తున్న పిఎంపి లను క్రిష్ణారెడ్డి అభినందించారు. అందరికీ అల్పాహారం ఏర్పాటు చేసిన క్రిష్ణారెడ్డి బస్సు వరకు వెళ్లి వారికి వీడ్కోలు పలికారు. గత 60 సంవత్సరాల నుంచి ప్రభుత్వ గుర్తింపు కోరుతూ, ఎన్నో ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చినా వీరికి ఇంకా గుర్తింపు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులంతా వాళ్ళ ఉనికిని చాటుకునేదానికి, వాళ్ల హక్కుల్ని ప్రభుత్వానికి తెలియజేసే దానికి వారు చేస్తున్న మహాసభ విజయవంతం కావాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంపి కావలి డివిజన్ అధ్యక్షులు పివి రమణయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్సులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఓట్టురు మస్తానయ్య, చిట్లూరి వీరయ్య, నరసాపురం ప్రసాద్, వైవి.చలపతిరావు, నంద్యాల మాలిని, సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటా యానాదులతో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని వెలుగోను యానాది కాలని లో ఆదివారం యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సి పెంచలయ్య, జిల్లా నాయకులతో, మండల నాయకులతో కలిసి ఎలుగోను లోని యానాదుల కాలనీ లో ఆదివారం ఇంటింటా తిరిగి కుటుంబసభ్య ల తో చట్ట సభల్లో అవకాశం గురిం చి, యాన దుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం గా పలు విషయా ల పై వారికి అవగాహన కల్పిస్తు అందరు ఒకే తాటి పై వుండి మన భవిషత్ కు మనమే పూలబాట వెసుకోవాలన్నారు.

మేముసిద్ధం..ఓటుతో జనసైనికులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరిలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా నెల్లూరులో జానీ మాస్టర్‌ను జనసైనికులకు పరిచయం చేస్తూ జనసైనికుల సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కిషోర్ గునుకులపాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములపాటి అజయ్ మాట్లాడుతూ తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ అలాగే మొత్తం భారతదేశంలోనే ఒక పెద్ద కొరియోగ్రాఫర్‌గా ఎదిగిన జానీ మాస్టర్ మన నెల్లూరు బిడ్డ అయినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఇంత పెద్ద స్థాయికి ఎదిగిన జానీ మాస్టర్ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి, ప్రజలకు సేవ చేయాలనే మంచి దృక్పథంతో జనసేన పార్టీలో చేయడం చాలా సంతోషంగా ఉందని చెబుతూ జానీ మాస్టర్ ని జనసైనికులకు పరిచయం చేసారు. తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు అందరం సమిష్టిగా అధిష్టానం ఆదేశానుసారం, బూత్, పంచాయతి స్థాయి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్ళాలని అన్నారు.రానున్న

ఎన్నికల్లో జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించేందుకు అందరూ కృషి చేసి జనసేన పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు. కిషోర్ గునుకుల మాట్లాడుతూ జానీ మాస్టర్ కి పవన్ కళ్యాణ్ తో సాన్నిహిత్యం ఈ రోజుది కాదని , పవన్ కళ్యాణ్ ప్రజా సేవ కోసం కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినప్పటి నుండి ఉందన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ఎలాగైతేచిన్నప్పటినుంచి సేవాగుణం కలిగి ఉన్నారో, జానీ మాస్టర్ కూడా అదే విధంగా ప్రజలకు సేవ చేయడం కోసం జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

అక్రమ డీజిల్ వ్యాపారాలు అడ్డుకోలేరా...?

పోలీస్ బాస్ ఐ జి కే సాధ్యపడలేదా..

అక్రమ డీజిల్ వ్యాపారాలకు అండ ఎవరు ..

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల పరిధిలో అక్రమ డీజిల్ వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతోంది.రోజు రోజు కు విచ్చల విడిగా కొత్త బంక్ లు పుట్టు కొస్తున్నాయి.గతంతో పోల్చుకుంటే ప్రస్తు తం వీటి సంఖ్య నాలుగు రెట్లు పెరిగా యంటే అతిశయోక్తి లేదు. ఈ వ్యాపారం చేసేవారికి ఎవరి అండం డలు ఉన్నాయో ఏమో తెలియదు కాని గుంటూరు రేంజ్ ఐజీ ఉలవపాడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అక్రమ వ్యాపారం పై ఆయనను ప్రశ్నించగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ అది జరిగి నెలలు గడుస్తున్నా అలాంటి ఊసే లేదు సరి కదా మరింత విచ్చలవిడిగా నడపడమే కాకుండా అక్రమ డీజిల్‌తో పాటు అక్రమ మద్యం వ్యాపారం కూడా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా దుకాణాల కు దుకాణాల కు మధ్య పెరిగిన పోటీ తో వారి మధ్య ఏర్పడ్డ అసక్యత వల్ల చెదురు మదురు అల్లర్లు తోపులాటలు చోటు చేసుకున్నాయి.వీరిలో కొందరు మద్యం తాగి డీజిల్ అమ్మిన డ్రైవర్లు ను కూడా బెదిరించి డబ్బులు ఇవ్వకుండా డీజిల్ తీసుకొని పంపివేసిన సంఘటనలు లేకపోలేదు.ఇదంతా స్థానిక పోలీసు సిబ్బందికి తెలియడం లేదా అంటే కొన్ని పంచాయతీలలో వారు కూడా పేక్షక పాత్ర పోషించారు. గుంటూరు రేంజ్ ఐజీకు కూడా విలువలేదా అతని కంటే మరెవరికి చెప్పాలి అని ఆలోచిస్తూ జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి అయినా సమాచారం అందించాలని పలువురు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే ఏమన్నా కదలికలు వాస్తయో లేక ఇంకేమైనా ప్రత్యామ్నాయ లు ఆలోచించి అర్జీలను కూడా తప్పు దోవ పట్టిస్తారో వేచిచూడాలి.

పోలీసుస్టేషన్ పిర్యాదు ఆర్జీ- దందోలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండల వైఎస్ ఆర్ సీపీ ప్రముఖులు మండల ఎఎంసి మాజీ చెర్మన్ పాపకన్ను మధు సూదన్ రెడ్డి పై ఆదివారం ఆంధ్రజ్యోతి ఎ బి ఎన్ చానల్‌లో 400 ఎకరాలు ఆక్ర మించినారని ఎటువంటి ఆధారాలు లేకుండా వారి గౌరవానికి భంగం కలి గించిన ఎబిఎన్ చానల్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రాపూరు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ మాల్యాద్రికి వైఎ స్ఆర్ సీపీ అద్యక్షులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు నారయణ రెడ్డి నాయకులు దుగ్గిరెడ్డి నారసిహరెడ్డి, కొప్పుల లీలామోహన్ రెడ్డి, బొడ్డు మధుసూదన్ రెడ్డి, నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

దివంగత నేత చెన్ను బాలకృష్ణా రెడ్డి చిత్రపటానికి నివాళి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ హాలులో నిర్వహిస్తున్న మండల ప్రజాపరిషత్ ప్రత్యేక సర్వ సభ్యసమావేశానికి విచ్చేసిన జడ్పిటిసి వైస్‌చైర్మన్ చిగురుపాటి ప్రసన్న, ఎంపిపి కుమ్మరిగుంట ప్రసన్న,మండల కో-అప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్, రాపూరు ఎంపిటిసి రేవూరి రామచంద్రయ్య, మండల నాయకులు నల్లవడ్ల వేంకట రమణారెడ్డి, మూరంరెడ్డి మధు సూదన్ రెడ్డి,సమయం ప్రసాద్, బొజ్జనపల్లి సర్పంచ్ నాగభూషణంరెడ్డి, తుమాయి సర్పంచ్ పైడిపూల చంద్ర మోహన్,కూకాటి పెంచలయ్య,శంకర్ నారాయణరెడ్డిలు ముందుగా ఎంపిపి చాంబర్‌లోని దివంగత నేత చెన్ను బాలకృష్ణా రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.

అధికారులను నిలదీసిన ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కుమ్మరి గుంట ప్రసన్న అధ్వర్యంలో జరిగిన సమావేశంలో జెడ్‌పిటిసి, వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్న,మండల వ్యవసాయ సల హా మండలి చెర్మన్, ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ పాలక వర్గ చెర్మన్ నెల్లూరు రవీం ద్రా రెడ్డి,వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి,మండల పరిషత్ సూపర్ డెంట్,ఇంచార్జి తాహసిల్దార్ డిటి సురేఖ,మండల వివిధ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్న సమావేశంలో అధికారులు వారి వారి శాఖల్లో జరిగిన అభివృద్ధి గురించి,జరగ బోయే అభివృద్ధిపను ల గురించి మాట్లాడారు. ఆర్టీసీ డిపో గురించి ఆర్టీసి ఎస్‌టిఐ అధికారి మాట్లాడుతుండగా ఉన్న బస్సులను ఎత్తివేసి ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తూ వున్నారన్నారు. డిపోను కూడా ఎత్తి వేయాలనే అలోచనలో వున్నారన్నారు. మాకు తెలిసిందని బస్సులు వెరె జిల్లాలకు ఇవ్వడం ఇక్కడి ప్రజలకు ఇబ్బంది గురి చెయడం ఏమిటని రాపూరు మండల కొ అప్షన్ సభ్యులు సయ్య ద్ సయిద్ సయీద్, ఎంపిటి రేవూరి రామచంద్రయ్య అడిగిన ప్రశ్నకు ఎస్‌టిఐ సమాధానం మిస్తు మా పై అధికారి ఆర్ ఎం అదేశాలు మీరెకె చెస్తున్నామన్నారు.ఈ సందర్భంగా సయ్యద్,రేవూరి మీరు పంచాయతీ సర్పంచ్, కార్య దర్శికి, రెవెన్యూ అధికారులకు తెలి యజేయాలన్నారు. వారు వాగ్వివాదంతో నెల్లూరు రవీంద్రా రెడ్డి ఇప్పటి నుండి మీరు వారి సూచనల మేరకు సం బంధిత అదికారులతో తెలియజెసి పనులు జరిపించాలని వారికి సూచనలు ఇచ్చారు,మండల అధికారు లు వారి వారి శాఖల్లో జరిగిన అభి వృద్ధి పనులు గురించి వివరించారు ఈ సమావేశంలో రాపూరు మండల ప్రజా ప్రతినిధులు,మండల వివిధ శా ఖల అధికారులు పాల్గొన్నారు.

ఆనం వస్తారన్న సమాచారంతో నల్ల బ్యాడ్జిలతో వైసీపీ నిరసన

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదివారం జరిగిన సర్వసభ్య సమావేశం నకు వేంకటగిరి నియేజ కవర్గ ఎంఎల్‌ఏ (వైఎస్‌ఆర్ సిపి సస్పెండ్ అయిన)ఆనం నారయణ రెడ్డి వస్తు న్నారన్న సమాచారంతో రాపూరు మండల వైఎస్ ఆర్ సిపి అద్యక్షులు దయాకర్ రెడ్డి,జెసిఎస్ ఇంచార్జీ దందొలు నారాయణ రెడ్డి, అద్వా ర్యంలో, మండల వైసిపి ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు,కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో మండల కార్యాలయం వద్ద గుంపులు కూడారు,ముందు జాగ్రత్త గా పోలీస్ బందోబస్తుతో ఎస్ఐ మా ల్యాద్రి అప్రమత్తమయ్యారు, ఎం ఎల్ ఏ ఆనం రాక పోవడంతో ఊపిరి పిల్చుకోన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహాయం మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజక వర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు 10.25 లక్షల విలువైన ముఖ్యమంత్రిసహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద అనేక వ్యాధులను చేర్చి సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యం కోసం పేదవారు ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదని అటు ఆరోగ్యశ్రీ ద్వారా, ఇటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా విద్య, వైద్యం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రధానంగా వైద్య వ్యవస్థలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవలే ఆరోగ్యశ్రీ పరిధిని25 లక్షలకు పెంచిన ఘనత జగన్‌కు దక్కిందనిచెప్పారు.

కేంద్ర ప్రభుత్వపథకాలపై అవగాహన-కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు "వికసిత్ భారత సంకల్ప్ యాత్ర - ఫేస్ 2 " కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై నేటి నుంచి 14 రోజులపాటు నగరంలో 28 ప్రాంతాల్లో ప్రచార వాహనం,శిబిరాల ద్వారా అవగాహనాక్యాంపులను నిర్వహిస్తున్నారని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ సూచించారు.క్యాంపులలోకేంద్రప్రభుత్వపథకాలప్రచారం,అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్అప్డేట్, బ్యాంకుల ద్వారాఅందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలను చేపడుతారని కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమవ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకుంటారని వెల్లడించారు. కావున నగర పాలక సంస్థ గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కార్పొరేటర్లు,అందరు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు మరియు అవగాహనకల్పించాలనికమిషనర్ తెలియచేశారు అవగాహనా శిబిరాలలో కేంద్ర ప్రభుత్వ బ్యాంకులు,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొనవలసిందిగా కమిషనర్కోరారు.

కాకాణికి క్లీన్ చిట్‌పై సంబరాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి చెందిన కేసు పత్రాలు కోర్టులో చోరీ జరిగిన సంఘటనకు కాకానికి ఎలాంటి సంబంధం లేదని సిబిఐ క్లీన్ చిట్ ఇవ్వడంతో మండల కేంద్రంలోని వైయస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి ముత్తుకూరు నాయ కులు కాకుటూరు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ కోర్టులో కేసుకు సంబం ధించిన పత్రాలు ఎవరో దొంగిలించితే టిడిపి నాయకులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాని గోవర్ధన్ రెడ్డి చేయించాడని ఆరో పణలు చేశాడన్నారు. కోర్టు సిబిఐ ఎంక్వయిరీ చేయించడంతో కాకానికి దొంగతనం చేసినవారికి ఎలాంటి సంబంధం లేదని సి.బి.ఐ క్లీన్ చిట్ ఇచ్చిందని తెలిపారు. కాకాని గవర్నర్ రెడ్డి నిజా యితీకి ఇది నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, నాయ కులు గండవరపు సూరి, అన్నా బత్తిన వెంకటా చలపతి, నారాయణ, మస్తాన్, దువ్వూరు వారి పాలెం సర్పంచఅన్నా బత్తిన కృష్ణవేణి, ఎంపీటీసీ సభ నవీన్ భాష తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి నిర్లక్ష్యం.. రోడ్డు పాలవుతున్న కుటుంబాలు

ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ప్రజలకు హితబోధ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అప్రమత్తంగా ప్రయాణిస్తేనే సురక్షితంగా గమ్యం చేరుకుంటామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించి, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన ఎస్పీతిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపైప్రయాణించే టప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాలను రోడ్డున పడేస్తుందని, ఈ విషయాన్ని గుర్తుంచుకొని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన సూచించారు. ర్యాష్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా కారు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లా డుతూ ప్రయాణించడం, మద్యం తాగి వాహనం నడపడం వంటి అజాగ్రత్త, నిర్ల క్ష్యపు చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. గత ఏడాది జిల్లాలో 498 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, దేశంలో సంభవిస్తున్న మరణాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు వల్లే జరుగుతున్నాయని ఎస్పీ వివరించారు. అన్ని మనకు తెలిసిన విషయాలే అయినప్పటికీ నిర్లక్ష్యం, అశ్రద్ధ వలన పెద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. దీంతో సక్రమంగా ప్రయాణిస్తున్న వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించి అందరూ సురక్షితంగా ఇళ్లకు చేరుకునేలా ప్రయాణం చేయాలన్నారు. మన పైన మన కుటుంబాలు ఆధారపడి ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకొని సురక్షిత ప్రయాణం వైపు అందరూ పయనించాలన్నారు. తొలుత జిల్లా రవాణా శాఖ అధికారి చందర్ రోడ్డు ప్రమాదాలు- నివారణ చర్యలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, కిమ్స్ వైద్యులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పంటపాలెం చెరువులో హక్కు కల్పించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: పంటపాలెం చెరువులో గ్రామంలోని వారందరికీ చేపలు పట్టుకొని హక్కు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అంకయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం పంటపాలెం గ్రామంలో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పంటపాలెం చెరువులో చేపలు పట్టుకునేందుకు కేవలం 110 మంది సొసైటీగా ఏర్పాటు చేపలను వేలం ద్వారా వచ్చిన లక్షలాది రూపాయలను వారే తింటున్నారన్నారు. అయితే పంచాయతీ పరిధిలో అధిక సంఖ్యలో ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని వారందరికీ కూడా జీవన ఉపాధి ఇబ్బందికరంగా మారిందని, పంచాయతీల పరిశ్రమలు ఏర్పాటు అయిన వారి విధానంలో కూడా మార్పు రాలేదని అలాంటి వారందరికీ కూడా చెరువులో చేపలు పట్టుకుని అమ్ముకునే జీవనం సాగించేలా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులను కూడా సంప్రదించడం జరుగుతుంది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐజిల్లా సహాయ కార్యదర్శి చేముడుగుంట వెంకట రమణయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి,జనసేనఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు రూరల్ లో టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిసెట్టి సుజయ్ బాబు కోరారు. నెల్లూరు రూరల్ లోని కొత్తూరు శ్రామిక నగర్‌లో జనసేన నగర ప్రధాన కార్యదర్శి డివిజన్ ఇంచార్జ్ కరీం ఆధ్వర్యంలో జనసేన డివిజన్ నేతలు,ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాపలుప్రజాసమస్యలపై చర్చించారు.కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, రూరల్ నేతలు అజీజ్, షాన్వాజ్, ఉదయ్, భీమయ్య, భార్గవ్,నాగూరుబాబు , వెంకట్రమణ తదితరులుపాల్గొన్నారు.

పాపకన్ను కుటుంబ సభ్యులపై దుష్ప్రచారాలు దుర్మార్గం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని పంగిలి గ్రామంలో పాప కన్ను కుటుంబ సభ్యులు సర్వే నెం బర్ 1లో 400 ఎకరాలు భూకబ్జా చేసినట్లు వస్తున్న వార్తలను ఖండిస్తూ రాపూరు వైసిపి మండల వైఎస్ ఆర్ సిపి అధ్యక్షులుపాపకన్ను దయా కర్ రెడ్డి, రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జ్ దందోలు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాపూరు మండలంలోని పంగిలి గ్రామంలో పాప కన్ను కుటుంబ సభ్యులు సర్వే నెంబర్ 1లో 400 ఎకరాలు చేస్తున్నట్లు వస్తున్న వార్తల ఖండిస్తూ వైసిపి రాపూరు మండల అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి మరియు మండల జెసిఎస్ ఇంచార్జ్ దందోలు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలసివిలే కరుల సమా వేశం నిర్వహించారు ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి ఎటువంటి మచ్చలేని పాప కన్ను కుటుంబ సభ్యుల మీద భూకబ్జాలంటూ దుష్ప్రచారాలు చేయడం సరికాదని,ఎటువంటి అదారాలు లేకుండా సుదీర్ఘ రాజకీయ చరిత్ర కల గిన కుటుంబాల పై ఆరోపణలు చె యడం పై దుర్మార్గపు చర్య అని నిర్ధారణ లెకుండా అరోపణలు చెసిన కొన్ని పత్రికలు, కొన్ని ఛానల్స్‌పై రాపూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ మాళ్యాద్రికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు, ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైఎస్ ఆర్ సిపి ప్ర ముఖులు వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి,దుగ్గి రెడ్డి నరసింహారెడ్డి కొప్పల లీలామోహన్ రెడ్డి,బొడ్డు మధుసూధన్ రెడ్డి,కొప్పలలీలామోహన్ రెడ్డి,గొళ్ళ కొండయ్య,సత్తు పెంచల స్వామి,ఎలుగోను శ్రీధర్ రెడ్డి,కేతు సుబ్బారెడ్డి,రిటైర్డ్ టీచర్ సుబ్బారెడ్డి, రాపూరు పంచాయతీ మాజీ సర్పం చ్ పిట్టబొయిన వేంకట సుబ్బయ్య, అబ్దుల్ గని,వలస రమేష్ రెడ్డి, ఏపూరు వరప్రసాద్,వైసిపి నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారుడిని సత్కరించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : ఫిబ్రవరి 2వ తేది ఢిల్లీ లో జరిగిన రెండవ ఐజిఎఫ్ నేషనల్ గేమ్స్ లో ఎయిర్ రైఫిల్ 10 మీటర్ల విభాగంలో కావలి పట్టణం జెండా చెట్టు సెంటర్ కు చెందిన షేక్ హుస్సేన్ మొదటి స్థానంలో నిలిచి కావలి పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని కావ్య క్రిష్ణారెడ్డి కార్యాలయానికి విచ్చేసిన హుస్సేన్ ని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణానికి చెందిన హుస్సేన్ గారు ఎలాంటి కోచ్ లేకుండా తన స్వయం కృషితో ఎదిగి జాతీయ పోటీలలో మెడల్ సాధించడం కావలి కి గర్వకారణం అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి మెడల్స్ మరిన్ని సాధించి కావలి పట్టణానికి పేరు తీసుకురావాలని కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332